శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## కన్నుల పండుగగా శ్రీకామాక్షితాయి సమేత సంగమేశ్వరస్వామి కళ్యాణం





**మనుబోలు,ఏప్రేల్14,ప్రభాతవార్త:**కండలేరు గట్టున ప్రకృతి వడిలో భక్తుల సమక్షంలో వేదమంత్రాల సాక్షిగ శ్రీకామాక్షితాయి సమేత సంఘమేశ్వరస్వామి కళ్యాణం శుక్రవారం ఉదయం కన్నుల పండుగగా జరిగింది.మనుబోలుకి అతిపురాతనమైన విశిష్టమైన ఈస్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు పెద్దసంఖ్యలో భక్తుల హాజరుకావడం విశేషం.ఉభయ కర్తలుగ రేబాల సృజనకుమార్‌రెడ్డి,రజిత దంపతులు స్వామివారి కళ్యాణాన్ని జరిపించారు.రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి స్వామివారి కళ్యాణానికి విచ్చేసి పట్టు వస్త్రాలు సమర్పించారు.మంత్రి నేరుగ సంఘమేశ్వరస్వామిని దర్శించుకొని అనంతరం కళ్యాణమండపానికి విచ్చేసి పట్టు వస్త్రాలను బహూకరించారు.మనుబోలునుండి తేరు రధాన్ని కండలేరు గట్టుకు మోసుకొని వెళ్ళి స్వామివారి కళ్యాణమనంతరం శుక్రవారం రాత్రి మోసుకొచ్చారు ఎండ విపరీతంగ ఉన్నప్పటికి భారీ ఎత్తున భక్తులు శివ పార్వతుల కళ్యాణానికి విచ్చేయడం విశేషం.అనంతరం పెద్దఎత్తున జరిగిన అన్నదానకార్యక్రమం జరిగింది.అలాగే పెద్దసంఖ్యలో వివిదరకాల స్టాల్స్ పెట్టారు.జిల్లా నలుమూలలనుంచి పెద్దసంఖ్యలో కుటుంబ సభ్యులు రాజకీయనాయకులతో ఈప్రాంతం రద్దీగా కనిపించింది.కార్లను మోటారు సైకిళ్ళను రోడ్‌ప్రక్కన పార్కింగ్ చేయించి ఎస్.ఐముత్యాలరావు బారీ బందోబస్తు ఏర్పాటుచేశారు.స్వామివారి కళ్యాణ మనంతరం భక్తులు పరుశురాముడుచే ప్రతిష్టించిన దేవాలయంలోకి వెళ్ళి అష్ట లింగాన్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.పూజారులు ఫణేంద్రశర్మ ప్రశాంత్‌శర్మ,భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంచిపెట్టారు.

## దేశ రక్షణకోసం బిజేపిని గద్దె దింపుదాం




**నెల్లూరు,ఏఫ్రిల్14 ప్రభాతవార్త-విద్య** దేశ రక్షణకోసం బిజేపిని గద్దె దింపాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం,సిపిఐ నాయకులు పేర్కొన్నారు.కేంద్రంలోని మెదీ పాలనను వ్యతిరేఖిస్తూ ప్రజలను చైతన్య వంతులను చేసేందుకు సిపిఎం, సిపిఐ ఆద్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ప్రచార జాతా శుక్రవారంతో ప్రారంభైమంది. ఈ సందర్బంగా నగరంలోని స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో భారీ ర్యాలీని నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్వి మూలం రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్యలు ఈ సందర్బంగా మాట్లాడుతు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన మెదీ అధికారంలోకి వచ్చా నేరవేరి ్చంది ఏమీ లేదన్నారు. నల్లధనం వెలికితీత, ఆర్ధికనేరగాళ్లను అరెస్టుచేయటం, వంటి వాటి ఊసే లేదన్నారు. పేదలకు సంక్షేమాలను ఇచ్చేందుకు అల్లాడుతున్న కేంద్రం కార్పోరేట్ శక్తులకు వేల కోట్ల రాయితీలతోపాటూ పన్ను రాయితీలను ఇవ ్వటం సిగ్గుచేటన్నారు. నిత్యావసరాలు, పె ట్రో,గ్యాస్, డీజిల్, ధరలు ఆకాశానంటుతున్నా దరలు అదుపుచేయలేకపోయ్యారన్నారు. పుట్టినప్పటినుండి చచ్చేవరకు పన్నులు వేస్తూ పేదల నడ్డి విరుస్తున్నానరని ఆకరికి వైద్యం మీదకూడా పన్నువిధించిన నీచ ప్రభుత్వం కేంద్రంలోని మెదీ ప్రభత్వుమని ఆరోపించారు. అలాగే మోదీ పేదలకు ద్రోహిగా , కార్పోరేట్ శక్తులకు రవంగా మారారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బిజేపినీ దేశంనుండి వెల్లగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం .మోహనరావు, కత్తి శ్రీనివాసులు, మస్తాన్‌బీ, సిరాజ్, నాగేంద్ర, వి.రామరాజు, అంకయ్య, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణం...కమనీయం.. కామాక్షితాయి సంగమేశ్వరుని కళ్యాణం



**సంగం ఏఫ్రిల్ 14 ప్రభాతవార్త** ముత్యాల తలంబ్రాలు...... మంగళ వాయిద్యాలు.......వేదమంత్రోచ్చరణ మద్య శ్రీకామాక్షి సమేత సంగమేశ్వరుని కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మండలకేంద్రమైన సంగంలోని సంగమేశ్వరుని సన్నిధిలో జరుగుతున్న బ్రహో ్మత్స వాలలో భాగంగా శ్రీకామాక్షితాయి సంగమేశ ్వరుని కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ వేదికపైన కామాక్షితాయిని,సంగమేశ్వరుడ్ని వధువురులుగా వుంచి ప్రధానార్చకులు గోపాలకృష్ణమూర్తి, అర్చకులు వేదమంత్రోచ్చరణతో స్వామి వారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గోని స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. కార ్యక్రమాలను ఆలయ చైర్మన్ పెరుమాళ్ళ రవీంద్రబాబు,ఆలయ ఇఒ ప్రసాద్ ,కమీటి మెంబర్లు పర్యవేక్షించారు.

## కార్పొరేషన్‌లో అంబేద్కర్‌కు నివాళి



**నెల్లూరు కార్పొరేషన్,ఏఫ్రిల్14,ప్రభాతవార్త** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు.నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి,మేయర్,అన్ని విభాగాల అధికారులు,సిబ్బంది నివాళులు అర్పించారు.అనంతరం మేయర్ స్రవంతి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా పౌరులందరికీ సమాన హక్కును కల్పించి,నిమ్నవర్గాల ప్రజల అభివృద్ధికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్ అని కొనియాడారు.అత్యున్నత విద్యావంతుడైన అంబేద్కర్ న్యాయవాదిగా,ఆర్థికవేత్తగా,సంఘసంస్కర్తగా అందించిన సేవలు చిరస్మరణీయం అని వెల్లడించారు.అంటరానితనం నిర్మూలనకు అంబేద్కర్ చేసిన కృషితో నేటి సమాజంలో సామాజిక సమానత్వం సాధించామనితెలిపారు.బడుగుబలహీన వర్గాలు,మహిళలు,శ్రామికుల హక్కులు,వారి ఆర్ధిక స్వతంత్రం కోసం అవిశ్రాంతగా పోరాటం చేసిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ అని ప్రశంసించారు.ఆ మహాశయుని జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఆదర్శవంతమైన దేశ నిర్మాణానికి యువత తోడ్పడాలని మేయర్ పిలుపునిచ్చారు.డిప్యూటి కమిషనర్ చెన్నుడు,అన్ని విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం



**నెల్లూరు సిటీ,ఏప్రిల్14,ప్రభాతవార్త** భావితరాల ఉన్నత భవిష్యత్తు కోసం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని రాజ్యసభ సభ్యులు నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సూచించారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా,వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పేలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ మాటా డుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ శిల్పిగా,ప్రజాస్వామ్య పరిరక్షకునిగా,సంఘసంస్కర్తగా,మహామేధావిగా భావితరాలకు ఆదర్శంగా నిలిచారన్నారు.ఆ మహనీయుడి ఆశయాలను అనుగుణంగా ఏపీలో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతుండటంఆనంద దాయకమన్నారు.భారతదేశ చరిత్రలో చిరస్మరణీయులైన అంబేద్కర్ పుట్టినరోజు ప్రతి ఒక్కరికీ పండగరోజని ఆ మహానుభావుడి జయంతి సందర్భంగా ఆయన గొప్పతనాన్ని స్మరించుకుంటూ నివాళులర్పిస్తున్నాననితెలిపారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు మేరిగ మురళీధర్,జిల్లా యువత అధ్యక్షులు మాలెం సుధీర్‌కుమార్‌రెడ్డి,జిల్లా మహిళా అధ్యక్షురాలు కార్పొరేటర్ మొయిళ్ల గౌరి,జిల్లా వైయస్సార్‌టియుసి అధ్యక్షులు ముత్యంగౌడ్,మొయిళ్ల సురేశ్‌రెడ్డి,సుబ్బారెడ్డి,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కలెక్టర్ భేటి



**నెల్లూరు సిటీ,ఏప్రిల్14,ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్ ఎం.హరినారాయణ్ రాజ్యసభ సభ్యులు నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పధకాల అమలుపై చర్చించారు.

# కలెక్టరేట్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు



**నెల్లూరు అర్బన్,ఏప్రిల్14,ప్రభాతవార్త** భారత రాజ్యాంగ ప్రధాత,భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో డా.బిఆర్ అంబేద్కర్ జయంతోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలాంకృతం చేసి,జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరినారాయణ్ మాట్లాడుతూ దేశంలోని ప్రజలందరూ ఒకటిగా ఉండాలనే ఉద్దేశంతోనే అంబేద్కర్ రాజ్యాంగ రచన చేశారన్నారు.

పేదరికంలో పుట్టినప్పటికి చదువనే ఆయుధంతో గొప్ప నేతగా ఎదిగిన మహామనిషి అంబేద్కర్ అని కలెక్టర్ పేర్కొన్నారు. పేదరికంలో పుట్టి కష్టాలు సైతం లెక్కచేయకుండా కేవలం భారతదేశంలోనే కాకుండా చదువుల కోసం విదేశాలకు సైతం వెళ్లి చదువుకొని ఉన్నత స్థానానికి ఎదిగారన్నారు. వారి జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు.ప్రతి ఒక్కరూ తమ పిల్లలను చదివిస్తేనే వారి కుటుంబాలు ఆర్థికంగా పైకి వస్తాయన్నారు. విద్య ద్వారానే పేద కుటుంబాలు ఆర్థికంగా బలోపేతమై సాధికారత సాధిస్తాయన్నారు.

అందుకనే రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యకు పెద్దపీట వేసి విద్యారంగంలో పెను మార్పులకు శ్రీకారం చుట్టి అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాలయ్య,సుదర్శన్,సంయుక్త కలెక్టర్ రోణంకి కూర్మనాథ్,ట్రైనికలెక్టర్ విద్యాధి,డిఆర్ఓ వెంకట నారాయణమ్మ తదితర అధికారులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు ఘన నివాళి



**నెల్లూరు క్రైమ్,ఏప్రేల్14,ప్రభాతవార్త:**నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగ జిల్లా ఎస్.పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి ఘనంగ నివాళులర్పించారు.ఈసందర్భంగ ఆయన మాట్లాడుతు సమాజంలో నిమ్న వర్గాలకు ప్రభుత్వ ఫలాలు అందిపుచ్చుకొని ఉన్నతస్తాయికి ఎదగడానికి మార్గ దర్శకుడైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కరని పేర్కొన్నారు.నేటి యువతరానికి స్ఫూర్తిదాయకంగ ఉండడానికి యువత భవిషత్‌ను బంగారు బాటలుగ మలచుకోవడానికి అవసరమైన ఎన్నో చట్టాలను రాజ్యాంగం రూపంలో తెచ్చిన మహోన్నతవ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేడ్కరని వివరించారు.మొట్టమొదటి న్యాయశాఖామంత్రిగ అనేక సంస్కరణలుచేసి ప్రపంచంలోనే భారత న్యాయవ్యవస్థకు ఇంతటి పేరు ప్రఖ్యాతలు రావడానికి మూలపురుషుడైన డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ జయంతిని పురష్కరించుకోవడం ప్రతి భారతీయుడి కర్తవ్యమని తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా పోలీస్ ఉన్నతాదికారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదాని పోర్టులో ఫైర్ సేఫ్టీకి పెద్దపీట



**ముత్తుకూరు,ఏప్రిల్14,ప్రభాతవార్త** అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జిజె రావు తెలిపారు.శుక్రవారం ఉదయం ఆదాని కృష్ణపట్నం పోర్టులో 79వ జాతీయ అగ్నిమాపక భద్రతా వారోత్స వాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.నేటి నుంచి ఈ నెల 20వ తేదీ వరకు పోర్టులో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మొదటి రోజు ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జిజెరావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరగకుండా భద్రత కలిగి ఉండాలన్నారు.మనం ప్రతినిత్యం వాడుకునే వంట గ్యాస్ వినియోగంలోను ఎంతో అప్రమత్తంగా ఉండాలని అలాగే విద్యుత్ విషయంలో జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.1944ఏప్రిల్ 14 ముంబై పోర్టు నౌకలో జరిగిన అగ్నిప్రమాదంలో సుమారు 66అగ్నిమాపక సిబ్బంది మృతి చెందారని అప్పటి నుంచి వారి జ్ఞాపకార్థం అగ్నిమాపక భద్రత వారోత్స వాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు.ముందుగా మృతులకు సాతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి వారి పవిత్ర ఆత్మకు శాతి కలగాలని ప్రార్థించారు.అగ్ని మనకు ఎన్నో విధాలుగా ఉపయోగించడంలో మనం ఏమాత్రం పొరపాటు చేయరాదని ఆయన సూచించారు.చిన్న నిప్పు రవ్వను మనం నిర్లక్ష్యం చేస్తే అతి పెద్ద ప్రమాదంగా మారవచ్చునని దీంతో ఆస్తి,ప్రాణనష్టం జరుగుతుందన్నారు.ముఖ్యంగా కృష్ణపట్నం పోర్టులో ఫైర్ అండ్ సేఫ్టీకి పెద్దపీట వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.పని తక్కువ జరిగినా పర్వాలేదు కానీ భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని ముఖ్యంగా ప్రాణనష్టం జరగకుండా ఉండాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో సీఓఓ సంజయ్‌కొత్త,పిఆర్‌హెడ వేణుగోపాల్, పోర్టుఫైర్ అండ్ సేఫ్టీ హెడ్ రవీంద్రనాథ్,సెకూరిటీ హెడ్ వెంకటేష భాస్కరన్, రామకృష్ణ,అశోక్‌మిశ్రా,గువివాడ శ్రీకాంత్, మానంద్, మనోహర్‌బాబు,వివిధ విభాగాల హెచ్ఓడిలు ఆదాని కృష్ణపట్నం అగ్ని మాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాకుంభాభిషేక ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి దంపతులు,ఎమ్మెల్యే ప్రసన్న



**బుచ్చి ఏఫ్రిల్ 14 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి సన్నిధిలో ఈనెల 27 నుండి మే 3 వరకు జరిగే మహాకుంభాభిషేక ఆహ్వాన పత్రికను రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రబాకర్‌రెడ్డి,వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి,బుచ్చిరెడ్డిపాళెం నగరపాలకం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ,వవ్వేరు బ్యాంకు చైర్మన్ యర్రంరెడ్డి స్వర్ణమ్మ,ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతు రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మనస్సున మారాజు అని ఆయన ప్రశంసించారు.ఎంతో మందికి డబ్బులు ఉంటాయి గాని దానగుణం కొంతమందికే వస్తుందని అన్నారు. అలాటి గొప్ప మనస్సున్న వ్యక్తి వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి,వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అని ఆయన ప్రశంసించారు.జిల్లాలో సుమారు 100 ఆర్ఒ ప్లాంట్లు ఇచ్చారని ఆయన ప్రశంసించారు.అలాగే హైదరాబాద్‌కు చెందిన కొలన్ రాజారెడ్డి,పూజితమ్మ కూడా మనస్సున్న మంచి వ్యక్తులని అయన కొనియాడారు. వీరు మహాకుంభాభిషేకం చేయాలని తలంపుతో ఈకార్యక్రమం చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం వారి గోత్రనామాలతో ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి వారిని శాలువాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు మాట్లాడుతు రాజ్యసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి,హైదరాబాద్‌కు చెందిన కొలన్ రాజారెడ్డి,పూజితమ్మ దంపతులు ఆలయ అభివృద్ధికి పూర్తి స్దాయిలో కృషి చేస్తున్నారని ప్రస్తుతం మహాకుంభాభిషేకం,మరలా కుంకుమార్చన కార్యక్రమాన్ని చేయడం అభినందనీయమని అన్నారు.వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈకార ్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు,పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి , ఆలయ ఇఒ జొల్లు వెంకటసుబ్బయ్య,ఈకార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు గంగాప్రసాద్,ట్రస్టు బోర్డు మెంబర్లు తిరుమూరు సుప్రజ, గుంటూరు కామేశ్వరీ, కాగొల్లు పద్మ, గుమ్మ రఘురామయ్య, ముంగర శివకుమార్,శశిస్వామి, బుచ్చిరెడ్డిపాళెం నగరపాలకం పంచాయితీ కౌన్సిలర్లు, పుట్లా లక్ష్మీకాంతమ్మ, షేక్ షకిలాబేగం,చీర్ల ప్రసాద్‌యాదవ్,మోర్ల జయంతి,వైసిపి నాయకులు మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, మోర్ల మురళీ,రాచూరు సత్యనారాయణ,కోడూరు మధుసూదన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి ,నరసింహారెడ్డి,జొన్నవాడ నాయకులు బాలకృష్ణా,మురళీ, పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## మొదట న్యాయశాఖామంత్రి అంబేద్కర్



**నెల్లూరు ఏప్రిల్ 14, ప్రభాతవార్త-వైద్యం** బ్రిటీష్ సంకేళ్ళ నుండి భారతీయులకు విముక్తి లభించిన అనంతరం మొట్టమొదటసారిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ న్యాయశాఖామంత్రి అయ్యారని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా నెల్లూరు రూరల్, నగర నియోజకవర్గాల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉయ్యాల.జగన్, అరవ.కిషోర్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం నగరంలోని వీఆర్సీ కూడలిలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కార్యదర్శి జన్ని.రమణయ్య, పనబాక.భూలక్ష్మి, తాళ్ళపాక.అనూరాధ, మామిడాల.మధు, దొడ్డపనేని.రాజానాయుడు, సాబిర్‌ఖాన్, కువ్వారపు.బాలాజీ, ఉచ్చి.భువనేశ్వర్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**ధర్మవరం ఆధ్వర్యంలో..** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం నగరంలోని విఆర్సీ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం.సుబ్బారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.నాయకులు డాక్టర్ గణేష్‌కుమార్, కంచి.మల్లిఖార్జునరెడ్డి, బ్రహ్మంగుప్తా, కేసీ.భాస్కర్, కే.రాజ, మునికుమార్, పి.రమేష్, వి.చంద్ర, ఆనంద్, ఎన్.గోపి, వెంకటశేషయ్య, పి.రాజ, మునిశేఖర్, మన్నార్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు ప్రసాద్ ఆధ్వర్యంలో విఆర్సీ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు లీగల్‌సెల్ నాయకులు రవి, బీజేపీ జిల్లా నాయకులు కాయల.మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు రూ.15కోట్లు మంజూరు

**నెల్లూరు ఏప్రిల్ 14, ప్రభాతవార్త-వైద్యం** బారాషాహిద్ దర్గా అభివృద్ధికి గత కొద్దిరోజులుగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పోరాటం చేస్తున్న విషయం విధితమే. ఆయన చేస్తున్న పోరాటాలకు తలవొగ్గిన జగన్ సర్కార్ గురువారం రాత్రి ఎట్టకేలకు రూ.15కోట్ల నిధులను విడుదల చేస్తూ జీవోను విడుదల చేసినట్లు శుక్రవారం ఉదయం నగరంలోని కేవిఆర్ పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ మూడేళ్ళుగా బారాషాహిద్ దర్గా అభివృద్ధికి రూ.15కోట్లు మంజూరు చేయమని సీఎం జగన్ చుట్టూ తిరిగానని, 9నెలలు ముందు జీఓను జారీ చేశారని, చేశాక ఆర్థికశాఖ అనుమతి లేదని చెప్పారు. మస్జిద్‌ల నిర్మాణానికి 4సార్లు టెండర్లు పిలిస్తే ఒక్క కాంట్రాక్టర్ కూడా టెండర్ వేయలేదని ఆయన తెలిపారు. వైసీపీ నుంచి బయటకి వచ్చాక నాకు సంబంధం లేదని చెప్పకుండా నిరసన చేశానని ఆయన వెల్లడించారు.

వారం రోజుల నుండి మసీదులు, ఈద్గాల నుంచి లక్షమంది ముస్లింల ద్వారా వాట్సాప్, మేసేజ్‌ల ద్వారా వినతులు వచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, దీంతో దిగివచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేసిందని శ్రీధర్‌రెడ్డి వివరించారు. బారాషాహిద్ దర్గా అభివృద్ధికి రూ.7.50కోట్లు, మస్జిద్ నిర్మాణానికి రూ.7.50కోట్లు విడుదల చేశారని చెప్పారు. ఇది నా విజయం కాదని, ముస్లిం సమాజం మొత్తం పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి సాధించిందన్నారు. రూరల్ నియోజకవర్గంలో గురుకుల పాఠశాల, ములుముడి రోడ్డు, పొట్టేపాలెం కలుజు బ్రిడ్జి, ములుముడి కలుజు బ్రిడ్జి, షాదీ మంజిల్, అంబేద్కర్ భవన్, స్టడీ సర్కిల్, కాపు భవన్, ఆమంచర్ల పారిశ్రామికవాడ, జగనన్న కాలనీల్లో వసతులు వంటి సమస్యలు పరిష్కారానికి పోరాటాలు చేయాల్సి వస్తుందన్నారు. కొమ్మరపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, కొమ్మరపూడి ఇళ్ళ స్థలాల నష్టపరిహారం, గణేష్‌ఘాట్‌చ ఎన్టీఆర్ నెక్లెస్‌రోడ్డు, గోమతినగర్ బ్రిడ్జి సమస్యలపై దృష్టి పెడతామన్నారు. ఎన్నికల సమయంలో తప్ప మిగిలిన సమయంలో రాజకీయం వద్దు, అభివృద్ధిపై దృష్టి సారిస్తానని ఆయన వెల్లడించారు. గతంలో ఉన్న సమస్యలనే నాలుగేళ్ళుగా మాట్లాడుతున్నానని ఆయన వివరించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**సైదాపురం ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** మండలకేంద్రమైన సైదాపురంలోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రం సమీపంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వద్దదళిత అభివృద్ధి సేవా సంఘం,మాదిగ ఎంప్లాయిస్ పెడరేషన్ ఆద్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌యొక్క 132 వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో వెంకటశేషయ్య, మల్లారపు పెంచలయ్య,రమణయ్య,రమేష్‌బాబు,ప్రభాకర్ వెంకటేష్,మస్తాన్,బాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి



**బుచ్చిఏప్రిల్14ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం లోని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమం ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్ వ్యవహోరించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నూలనూతల శ్రీదర్ మాట్లాడుతు అంబేద్కర్ పుస్తక ప్రియుడని అన్నారు. విద్యార్థులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆయన కొన్ని వేల పుస్తకాలను చదివేరని ఆయన తెలిపారు. ఈ సందర్బంగా పెద్దూరు హరిజనవాడ వద్దగల అంబేద్కర్ విగ్రహం వరకు ఊరేగింపు ర్యాలీ నిర్వహించారు.ర్యాలీని పారిశుద్ద్యకార్మికుడు రమణయ్య ప్రారంబించారు.అనంతరం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వి గ్రహానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు.ఈకార్యక్రమంలో దొడ్ల కోదండరామిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి



**సంగం ఏఫ్రిల్ 14 ప్రభాతవార్త:**సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి ఆద్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పుస్తక ప్రియుడని అన్నారు. విద్యార్థులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆయన కొన్ని వేల పుస్తకాలను చదివేరని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మాచవరం వినోద్,గందళ్ళ చంద్ర,చడమల లక్ష్మీప్రసన్న, గంపకుమార్, పంచాయితీ కార్యదర్శి లక్ష్మీలావణ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహేంద్ర, జల్‌జీవన్‌మిషన్ ఎన్‌జిఒ హరిష్‌బాబు, వెంకటరావు,గణేష్, వాలింటరీలు,ఎన్ఆర్‌జిఎస్ నరేష్, ఆశావాలింటరీ,వాణి,అంగన్‌వాడీ సిబ్బంది సుగుణ, సంగబంధం అద్యక్షురాలు నారాయణమ్మ,గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**కావలి రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్బంగా శుక్రవారం కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం పంచాయతీ నడింపల్లి గ్రామంలో నెల్లూరు పార్లమెంట్ యువత కార్యదర్శి పెనుబాపల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా పెనుబాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలన్నారు. యువత ఆయన ఆశయ సాధనలకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుపల్లి జనార్దన్, షేక్ నాగూర్‌సాహెబ్, శిఖరం రామకృష్ణ, అనుపల్లి పొట్టెయ్యకుమార్, కామేపల్లి గోపి, పెనుబాపల జనార్దన్, అనుపల్లి త్రివేణ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరులో అంబేద్కర్ జయంతి

**అల్లూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** అల్లూరు తహశీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని తహశీల్దార్ శ్రీరామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో శ్రీదేవి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పాతబస్టాండ్‌లో అందేద్కర్ విగ్రహానికి జనసేన పార్టీ మండల అధ్యక్షులు కార్తీక్ శర్మ, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకుడు సాల్మన్‌రాజులు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలు కొనియాడారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందరికి ఆదర్శం



**అనంతసాగరం,ఏప్రిల్14ప్రభాతవార్త:** డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ చెక్కుచెదరని మాన వతావాదం, ఆయన వెదికింది బౌద్ధజీవనం, కోరింది సంఘజీవనం, బ్రతికింది సద్ధమ జీవనం,చేసింది నిష్కళంక దేశసేవ , చెప్పి ంది భారత జాతీయవాదం అందుకే అంద రికి ఆయన ఆదర్శం అని జడ్పీటిసి సభ్యు లు రాపూరు వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. అనంతసాగరంలోని ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం ఎంపిడిఒ ఆనంగి మధుసూధన్‌రావ్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి జడ్పీటిసి సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగాహాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒక ప్రముఖ న్యాయవాది, ఆర్థికవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త, , అంటరానితనం , కుల నిర్మూలనకు ఎంతో కృషి చేశారన్నారు. ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పెయ్యల సంపూర్ణ, సర్పంచ్ శోభ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కలసికట్టుగా పోరాడాలి

**కందుకూరు,ఏప్రిల్14,ప్రభాతవార్త:** అంబేద్కర్ ఆశయ సాధనకు కలిసికట్టుగా పోరాడాలని టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారంతెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132 జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఇంటూరి నాగేశ్వరరావు తన కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.అనంతరం టిడిపి నేతలతో కలిసి పట్టణంలోని పోస్టాఫీస్‌సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళ్లు అర్పించడం జరిగింది.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని బడుగు,బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలోదామా మల్లేశ్వరరావు,చదలవాడ కొండయ్య,గోచిపాతల మోషే,రెబ్బవరపు మాల్యాద్రి,ఆర్. శ్రీనివాసరావు, పులినాగరాజు పలువురు తెలుగుదేశం నాయకులు,మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రానున్నది వైసీపీ పాలనే



**పాటూరు( కోవూరు), ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** రాష్ట్రంలో మరలా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని పార్టీ నాయకులు కె. మల్లికార్జున, ఎంపీటీసీ సభ్యుడు విజయసేనారెడ్డిలు పేర్కొన్నారు. కోవూరు మండలం పాటూరు పంచాయతీ పరిధిలో జగనన్నే మా భవిషనయత్తు కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి పీఠం ఎక్కడం ఖాయమని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను కూడా అమలు చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి జగనన్న స్టిక్కర్లు అంటించడమే కాకుండా కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాయిలక్ష్మి, సచివాలయ కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, నేతలు సుధాకర్‌రెడ్డి, వెంకటరమణయ్య, గృహ సారధులు ఉన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఆత్మకూరు, ఏప్రిల్14ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆత్మకూరు శుక్రవారం పట్టణ వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు మున్సిపల్ బస్టాండులోపి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి గజపూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. ఈసందర్బంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి అభ్యున్నతికోసం స్వాతంత్ర్య భారతదేశానికి రాజ్యాంగాన్ని అందజేసిన ఘనుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఆయన జయంతిని సమానత్వ దినోత్సవమని పేర్కొంటారని నాయకులు తెలిపారు. ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సుందరీకరణ చేయాలని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి , ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిలను కోరామని వెంటనే వారు స్పందించి సుందరీకరణకు పనులు చేపట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అంబేద్కర్ ఆశయాలను తన పాలనలో కొనసాగిస్తూ అందరి సంక్షేమం కోసం పాటుపడుతున్నారని పేర్కొన్నారు. విజయవాడలోని స్వరాజ్ మైదానంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టారన్నారు ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ డాక్టర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, నాయకులు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, డాక్టర్ ఆదిశేషయ్య, ఇందూరు వెంకటరమణారెడ్డి, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడు



**కోవూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డిలు కొనియాడారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆ మహనీయుని 132 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నేటి యువత మహనీయుని బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షుడు చిరంజీవి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంజన్‌రావు, సచివాలయాల కన్వీనర్ ప్రసాద్, సాయి, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## గ్రంథాలయంలో అంబేద్కర్‌కు ఘన నివాళులు



**కోవూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** కోవూరులోని శాఖా గ్రంథాలయంలో శుక్రవారం డాక్టర్ అంబేద్కర్ 132 జయంతి సందర్భంగా ఆ మహ నీయుడు చిత్రపటానికి లైబ్రేరియన్ జె. సురేం ద్రరెడ్డి ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు ఆర్. సత్యనారాయణ, టి. శ్రీనివాసులు, పి. రంగారెడ్డి, తదితరులు ఉన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



**కోవూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని , ఆయన రాసిన రాజ్యాంగం ఇతర దేశాలు సైతం స్ఫూర్తిగా తీసుకున్నాయని, మండల బీజేపీ అధ్యక్షుడు రఘురామయ్య పేర్కొన్నారు. కోవూరులోని ప్రధాన రహదారిలో ఉన్న ఆ మహనీయుని విగ్రహానికి మండల బీజేపీ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. దేశంలో బడుగు బలహీన వర్గాలు దేశ రాజకీయాల్లో మహా వక్తిగా వెల్తున్నాయంటే దానిని కారణం ఆ మహనీయుడు రాసిన రాజ్యాంగం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చక్రవర్తి, పెంచలరెడ్డి, జనార్ధన్, నగేష్, సుబ్బారావు, మల్లికార్జున, ఎల్. సుబ్బారెడ్డి, రమణారెడ్డిలు ఉన్నారు. సీపీఎం, సీపీఐ, జనసేన ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులు శుక్రవారం అంబేద్కర్ 132 జయంతి సందర్భంగా అన్ని పార్టీలు ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు శేషయ్య, రమణయ్య, ఎస్‌కే బాబు, సుబ్బారావు, యస్తాని, సురేంద్ర, మున్వర్, అఫ్రోజ్, హరి, జనసేన నాయకులు మున్వర్ బాషా, షేక్ అల్తాఫ్, మారుతీ తన్మయ్, మాబాషా, పవన్‌కుమార్, సతీష్‌కుమార్, రఘు, సునీల్‌లు ఉన్నారు.

## వైద్యశాలలో రోగులకు రొట్టెలు,పండ్లు పంపిణి



**బుచ్చి ఏప్రిల్ 14 ప్రభావార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132 వ జయంతిని పురస్కరించుకొని ఆల్ ఇండియా ఎస్‌సి, ఎస్‌టి మైనారీ ్ట వెల్పేర్ అసోసియేషన్ రాష్ట్ర అద్యక్షులు గంటా నరసింహులు ఆద్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు రొట్టెలు,పండ్లు,బిస్కెట్లు పంపి ిణి చేశారు.ఈ సందర్బంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గంటా నరసింహులు మాట్లాడుతు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచం గర్వించ దగ్గ మహోన్నత వ్యక్తి అని ఆయన కొనియాడారు. పేద ,బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన మేలు మరువలేనిదని అన్నారు. తరతరాలకు ఆయన ఆదర్శప్రాయుడని కొనియాడారు.ఈకార్యక్రమంలో కాకి శ్రీనివాసులు, గుడి అంకయ్య, శ్రీనయ్య, ఎస్‌డి అబ్దుల్లా, కొట్టాలు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించిన పెంచలయ్య మాదిగ



**నెల్లూరు టౌన్,ఏప్రేల్14,ప్రభాతవార్తః** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురష్కరించుకొని శుక్రవారం మహజన సోషలిస్ట్‌పార్టీ రాష్ట్ర నాయకులు మందా పెంచలయ్యమాదిగ నెల్లూరు నగరం వి.ఆర్.సి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లువేసి ఘనంగ నివాళులర్పించారు. ఈసందర్బంగ పెంచలయ్యమాదిగ మాట్లాడతు అంబేద్కర్ భారాత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజులపాటు రాత్రనక పగలన ్కకష్టపడి అతిపెద్ద భారత రాజ్యాంగాన్ని రచించడం జరిగిందన్నారు.అంబేత్కర్ ఆశయం పెద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలన్నదే అయితే ఇప్పటివరకు ఆశయం నెరవేరలేదని ఆవేదన వ్యక్తంచేశారు.అంబేద్కర్ ఆశయాన్ని నెరవేర్చడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యంచెందాయని ఆరోపించారు.పేదలు బడుగులు అభివృద్ధి చెందేవిదంగ ఎస్.సి,ఎస్.టి,బి.సి మైనారిటీలు రాజ్యాదికారం దిశగ ముందుకుపోయేవిదంగ ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులుమందా కృష్ణమాదిగ నాయకత్వంలో తప్పక సాదిస్తామని పెంచలయ్య ఆశాభావం వ్యక్తంచేశారు.ఈకార్యక్రమంలో మాదిగ లాయర్స్ పెడరేషన్ ఆర్.రమణయ్యమాదిగ ప్రసాద్ మాదిగ,తాళ్ళూరు శేషయ్యమాదిగ,బుర్రి చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**నెల్లూరు,ఏప్రిల్14 ప్రభాతవార్త-విద్య**రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి ఆద్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని స్ధానిక విఆర్‌సి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు సమాజంలో నెలకొన్న అంటరానితనం,అర్ధిక అసమానతలు, రూపుమా పేందుకు ఆయన చేసిక కృషి అభినందనీయమన్నారు. కృసితో నాస్తి దుర్ిక్షం అనే సామేతను అక్షరాల నిజం చేసిన యోదులు అంబేద్కర్ అని కోనియాడారు. చిన్న కులం నుండి పుట్టిన ఆయన అనేక అవమానాలుఎదుర్కొని దేశం గరి ్వంచదగిన మేదావిగా రూపాంతరం చెందారన్నారు. యువత ఆయన బాటలో సాగి క్రమశిక్షణతో రాణించాలని కోరారు. సమాజంలో అసమానతలను రూపుమాపి అందరూ చదువుకోవాలని కృషిచేసిన మహోన ్నత వ్యక్తి అంబేద్కర్ అని కోనియాడారు. అంబేద్కర్ స్పూర్తితో రాజకీయాల్లోకి వచ్చి పేదలకు అండగా ఉంటూ ప్రజలకు సేవచేయ్యాలనే కాంక్ష కలిగిన తమ అధినేత పవన్‌కళ్యాణ్‌ను అందరూ ఆశీర్వదించాలని ఆయనకోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్, పూసల మల్లేశ్వరరావు, మౌనేష్, చిన్నరాజ, ప్రసన్న, వర్షన్, హేమచంద్ర, వెంకీ, ఖలీల్, నారాయణ, షాజహాన్, వర, బన్నీ, బాలాజీ, ప్రశాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతి గర్వించదగ్గ వ్యక్తి అంబేద్కర్

**నెల్లూరు ఏప్రిల్ 14, ప్రభాతవార్త-వైద్యం:** దేశం గర్వించదగ్గ మహోన్నతవ్యక్తి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని నెల్లూరు జిల్లాశాఖ మేనేజింగ్ కమిటీ సభ్యుడు దాసరి.రాజేంద్రప్రసాద్ కొనియాడారు. శుక్రవారం నగరంలోని మద్రాసు బస్టాండు సమీపంలో ఉన్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖ ఎంఎస్ఆర్ స్పాస్టిక్ సెంటర్లో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌బిఐ టౌన్ బ్రాంచ్ సిబ్బంది సహకారంతో మెగా రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సెక్రెటరీ మస్తానయ్య, స్పాస్టిక్ సెంటర్ ప్రిన్సిపల్ గురునాథరావు, రెడ్‌క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీఆర్‌డీఏ కార్యాలయంలో జయంతి వేడుకలు



**నెల్లూరు అర్బన్,ఏప్రిల్14,ప్రభాతవార్త:** భారతరత్న బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లోని డీఆర్‌డీఏ కార్యాలయంలో కె.వి. సాంబశివారెడ్డి,ప్రాజెక్టు డైరెక్టర్,ఏపీడీ మరియు కార్యాలయ సిబ్బంది రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జన్మదినము సందర్భంగా ఆయనను పూలతో స్మరించుకుని నివాళులర్పించడమైనది.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళి



**నెల్లూరు సిటీ,ఏప్రిల్14,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నెల్లూరు నగర డిప్యూటీ మేయర్‌రూప్‌కుమార్ యాదవ్ విఆర్‌సి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ భవిష్యత్ తరాల అభ్యున్నతి కోసం జాతి,కుల,మత,వర్గవిభేదం లేని సమాజం కోసం అంబేద్కర్ రాజ్యా ంగాన్ని రచించారని తెలిపారు.అంబేద్కర్ ఆశయాలను అనుగుణంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహ న్‌రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు.ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటీలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తూ ముందుకు వెళ్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.ఈకార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు,కార్పొరేటర్లు దామరపు రాజశేఖర్,గోగు నాగరాజు, ఇంతియాజ్, మైనారిటీ నేతలు షేక్.హాజీ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో ఘనంగ అంబేద్కర్ జయంతి వేడుకలు

**నెల్లూరుటౌన్,ఏప్రేల్14,ప్రభాతవార్తః** సీమాంధ్ర ఎం.ఆర్.పి.ఎస్,మన ఎం.ఆర్.పి.ఎస్ సంయుక్త ఆద్వర్యంలో నెల్లూరు గ్రామీణ మండల పరిధిలోని కొత్తూరుసెంటర్‌లో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు వైభవంగ నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహంవద్ద శిబిరం ఏర్పాటుచేసి విగ్రహంతోపాటు అంబేద్కర్ చిత్రపటానికిపూలమాలలువేసి ఘనంగ నివాళులర్పించారు.ఈసందర్బంగ శిబిరంలో కేక్ కట్‌చేసి అంబేద్కర్ అభిమానులకు స్తానికులకు పంచిపెట్టారు.శిబిరంలో నాయకులు మాట్లాడుతు అణగారిన వర్గాల అభివృద్దికి అహర్నిశలు పాటుపడిన ఆశాజ్యోతి మహోన్నతుడు అంబేద్కరని ప్రశంశించారు.ఆయన ఆశయ సాధనకోసం యువతకృషిచేయాల్సి న ఆవశ్యకత ఎంతైనావుందని అన్నారు.ఈజయంతి వేడుకల్లో సీమాంధ్ర ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్తాపక రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ పందిటి సుబ్బయ్య,మన ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్తాపక వర్కింగ్ ప్రసిడెంట్ పల్లాల శ్రీనివాసులు,మహిళా విభాగం అధ్యక్షురాలు పల్లాల సునీత,జిల్లా ప్రజాపరిషత్ సి.ఇ.ఒ చిరంజీవి,హరిబాబు యాదవ్,హైకోర్టు న్యాయవాది ఎన్.వి రమణారావు,కొత్తూరు పెంచల నాయుడు,డాక్టర్ సూరి,పల్లాల కుమార్‌రాజ,కె శ్రీనివాసులు,బద్దిపూడి వెంకట్‌రావు,జాలాది శ్రీనివాసులు , రఘు,సాల్మాన్,చిన్నయ్య,సుధాకర్,శివ,వన్నెం కుమార్,పందిటి శ్యామల,పందిటి ఆంతోని,సిద్దవరపు పెంచలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జలదంకిలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**జలదంకి,ఏప్రేల్14,ప్రభాతవార్తః**రాజ్యాంగ శిల్పి డాక్టర్ బీంరావ్ రాంజీ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను జలదంకిలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారుస్తానిక ఆర్.టి.సి బస్టాండ్ ఆవరణలో ఉదయగిరి నియోజకవర్గ వై.సి.పి సోషల్‌మీడియా కోకన్వీనర్ నేలపాటి మహేంద్ర ఆద్వర్య ంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ చల ంచర్ల అనూరాధ,సచివాలయాల కన్వీనర్, మాజీ సర్పంచ్ తిప్పారెడ్డి ఇందిర,వై.సి.పి ఉదయగిరి నియోజకవర్గ టికెట్ ఆశిస్తున్న డాక్టర్ మూలా వెంకటరమణారెడ్డి,పలువురు వై.సి.పి నేతలు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కేక్ కట్‌చేసి పంచిపెట్టారు.ఎస్.సి కాలనీలో...భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం స్తానిక హరిజనవాడలో ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ యూత్ అభ్యక్షుడు దారా సురేష్ ఆద్వర్యంలో యువత మహోన్నతుడి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. వంశి,నేలపాటి.బాబి.వీరేంద్ర,సాయి తదితర యువతతో పాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు. అరుందతీ వాడలో తెలుగుదేశంపార్టీ ఎస్.సి సెల్ అధ్యక్షుడు ఏగూరి రఘు ఆద్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి.కేక్ కట్‌చేసి పంచిపెట్టారు.ఈకార్యక్రమంలో డాక్టర్ రమణయ్య,మదన్ తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వ కార్యాలయాలలో... బంబేద్కర్ జయంతి వేడుకలను స్తానిక ఎం.పి.డి.ఒ కార్యాలయంలో శుక్రవారం ఘనంగ నిర్వహించారు.ఎం.పి.పి గోచిపాతల వెంకటరమణ్య,ఎం.పి.డి.ఒ శ్రీధర్‌లు రాజ్యాంగ నిర్మాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అలాగే తహసిల్‌దార్ కార్యాలయంలో డిప్యూటితహసిల్‌దార్‌భరత్ వి.ర్.ఒలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు.

## భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్



**కోవూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగాన్ని రచించి దళితుల ఆశాజ్యోతి ప్రపంచ మేదావి అయిన డాక్టరన బీఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయుడని కోవూరు టీడీపీ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆ మహనీయుని 132 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆ మహనీయుని బాటలోనే పయనిస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజ సంస్కర్తగా, భారత రాజ్యాంగ రచయితగా బడుగు బలహీన వర్గాల వికాసానికి బాటలు వేసిన మహనీయుడు ఆయనే అన్నారు. అనంతరం స్థానిక ప్రధాన రహదారిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కృష్ణచైతన్య, మల్లారెడ్డి, బాల రవి, వీరేంద్ర, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, గోవిందు, విజయ్‌బాబు, కె. మణి, మహేష్, మస్తాన్, మల్లికార్జున్‌రెడ్డి, సుధాకర్, విజయ్, పెద్ద సంఖ్యలో నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## గరుడవాహనంపై శ్రీమహావిష్ణువు



సైదాపురం ఏప్రిల్ 14 ప్రభాతవార్తవైకుంఠాపురంలో వెలసియున్న శ్రీమహావిష్ణువు ,శ్రీమహాలక్ష్మీదేవి ఆలయంలో జరుగుతున్నవార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సమర్ధ సద్గురు తాతయ్యస్వామి ఆద్వర్యంలో స్వామి వార్లకుతిరుచిపై మోహిని ఉత్సవం ,గరుడవాహనంపై విహారించారు.ఈ వార్షిక బ్రహ్మోత్సవాలలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వార్లను దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## వవ్వేరు బ్యాంకు ఛైర్మన్‌గా యర్రంరెడ్డి స్వర్ణమ్మ ప్రమాణస్వీకారం



**బుచ్చి ఏప్రిల్ 14 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం వవ్వేరు బ్యాంకు ఛైర్మన్‌గా యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి సతీమణి యర్రంరెడ్డి స్వర్ణమ్మ ప్రమాణస్వీకారం చేశారు.అలాగే మినగల్లుకి చెందిన డాక్టర్ అల్లం శ్రీనివాసులు ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్బంగా నూతన ఛైర్మన్ స్వర్ణమ్మ మాట్లాడుతు రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి,ఎంపి బీదామస్తాన్‌రావుకి,ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డికి,మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి,కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి ఆమె ప్రత్యేకంగా ధ్యన్యవాదాలు తెలిపారు. రైతులందరికి మేలు చేసే విధంగా పారదర్శకమైన పాలన అందిస్తామని ఆమె చెప్పారు. ఆమెను పెన్నాడెల్టా ప్రాజక్టు ఛైర్మన్ యర్రంరెడ్డి గోవర్ద న్‌రెడ్డి పలువురు అభిమానులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ,జొన్నవాడ దేవస్థానం ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు,మోర్ల మురళీ, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు,కౌన్సిలర్ చీర్ల ప్రసా ద్‌యాదవ్,డాక్టర్ అల్లాబక్షు,కోడూరు మధుసూదన్‌రెడ్డి,పిడుగుమధు,బ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు, ద్వారక నాద్‌రెడ్డి ,రమేష్‌రెడ్డి,పిరాట ్ల రాజ్‌కుమార్, చిరమణసురేష్,బిట్రగుంట సురేష్,తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతికి రెవెన్యూ ఉద్యోగుల రక్తదానం అభినందనీయం



**కావలి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త** ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రెవెన్యూ ఉద్యోగులు రక్తదానం చేయడం ఎంతైనా అభినందనీయమని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు.కావలి రెడ్‌క్రాస్ రక్త కేంద్రంలో తహశీల్దార్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. అంబేద్కర్ ఆశయాల బాటలో అందరు పయనించాలన్నారు. కావలి ఆర్డీవో శీనానాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగ ఫలితంగా ఉద్యోగులైన వారంతా ఆయన బాటలో పయనించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు సామాజిక బాధ్యతతో నడవాలన్నారు. తాను ప్రతి అంబేద్కర్ జయంతికి రక్తదానం చేస్తున్నానన్నారు. ఈ శిబిరంలో ఆర్డీవో శీనానాయక్, తహశీల్దార్ మాధవరెడ్డి, ఆర్టీసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు శ్రీనివాసులు, శివకుమార్, రమేష్‌సింగ్ తదితర ఉద్యోగులు రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ దాకరపు రవిప్రకాష్ 81వ సారి, కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు 69వ సారి రక్తదానం చేశారు.ఒకటవ పట్టణ సిఐ శ్రీనివాసులు, దళిత సామాజిక కార్య కర్త బాలకృష్ణ, రెడ్‌క్రాస్ బాధ్యులు దామిశెట్టి సుధీర్‌నాయుడు, ఒరుగంటి వెంకటేశ్వర్లు, కె.హరినారపరెడ్డి, హనుమకుమార్, లోకేశ్వరరెడ్డి, బెజవాడ ప్రసన్నకుమార్, డాక్టర్ నక్కా రేవంత్‌కుమార్, డాక్టర్ రమ్య పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు



కందుకూరు,ఏప్రిల్14,ప్రభాతవార్త భారతరాజ్యాంగ పితామహుడు,న్యాయశాస్త్ర కోవిదుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం తన కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగాఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే ఘనంగా నివాళ్ల అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాలకు ముఖ్యంగా స్త్రీలకు రాజ్యాంగబద్ధ హక్కులను కల్పించడంలో అంబేద్కర్‌చేసినటువంటి సేవలు శ్లాఘ నీయమన్నారు.ప్రపంచ మేధావిగా అత్యున్నత విద్యావేత్తగా దేశానికి ఎనలేని సేవలుచేశారని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఆయన కేక్‌ను కట్‌చేసి పలువురికి పంచిపెట్టారు.

**అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో......**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు పట్టణంగా ఘనంగా జరిగాయి.రాజకీయ ప్రముఖులు,అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు స్థానిక బొమ్మ సెంటర్‌లో పలు కార్యక్రమాలు నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహాని కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రసన్న



**కొడవలూరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** అసమాన విద్యావంతుడు, దళితచైతన్య మూర్తి అయిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గ్రామస్థాయి నుంచి పరిపాలన ఉండాలన్నదే ఆయన లక్ష్యమని, అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో గ్రామస్థాయి నుంచి సచివాలయ వ్యవస్థను, వాలంటరీల వ్యవస్థను ఏర్పాటు చేసి ఆయన కలలు సాకారం చేశారని ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కొడవలూరు మండలంలోని నార్త్‌రాజుపాలెం సెంటర్ నందు శుక్రవారం డీసీఎమ్మెస్ వీరి చలపతిరావు అద్వర్యంలో అంబేత్కర్ 132 జయింతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డిప్రసన్న కుమార్‌రెడ్డి విచ్చేశారు.ఈ సందర్భంగా అయన అంబేత్కర్ విగ్రహానికి మరియు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ల అర్పించి. అనంతరం డీసీఎమ్మెస్ ఛైర్మన్ వీరి చలపతిరావు చేత కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఎస్సై సుబ్బారావు, వైసిపి మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎపిపి గాలి జ్యోతి, సర్పంచ్ సుప్రియ, మండల వైసిపి నాయకులు తదితరు పాల్గొన్నారు.

## మన్నెమాల అరాచక దోపిడీ దాడులు ఎమ్మెల్యే కనుసైగల్లోనే



**కావలి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త** కావలి వైసిపి బహిష్కృత షాడో ఎమ్మెల్యే మన్నెమాల సుకుమార్‌రెడ్డి నాలుగేళ్లలో చేసిన అరాచకాలు, దోపిడీలు, దాడులు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కనుసైగల్లో జరిగాయని బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కావలి నమస్కార్ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మన్నెమాల సుకుమార్‌రెడ్డిల జాయింట్ దోపిడీ, అరాచకాలపై భరత్‌కుమార్ తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. కావలి పట్టణంలో ఎన్నడూ లేని విధంగా భూదందా, అక్రమ లేఅవుట్లు, అక్రమ గ్రావెల్, ఇసుక దందాలు ఈ నాలుగేళ్లలో ఇష్టారాజ్యంగా సాగాయన్నారు. ప్రశ్నిస్తే దాడులు, తప్పుడు కేసులు పెట్టి వీరిద్దరు కావలిని భయభ్రాంతులకు గురి చేశారన్నారు. డబ్బులు ఇచ్చి ఒక టీమ్‌ని ఏర్పాటు చేసి దౌర్జన్యాలకు దిగజారన్నారు. రాక్షస పాలన సాగుతోందన్నారు. ప్రజలు, వ్యాపారస్తులు నిస్సహాయ పరిస్థితులలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. సరైన సమయం కోసం కావలి ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ప్రభుత్వ స్థలాలలో, చెరువులలో భారీగా రౌండ్‌దిక్లాక్ అక్రమంగా గ్రావెల్‌ని తరలించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి కోట్లాది రూపాయల దోపిడీకి పాల్పడ్డారన్నారు. వందలాది కోట్ల రూపాయలు కావలి ఎమ్మెల్యేకు ముడుపులు అప్పజెప్పినట్లు వైసిపి బహిష్కృత నేత మన్నెమాల వైసిపి పెద్దలకు మొరపెట్టుకున్నట్లు మీడియాలో బహిర్గతమైందన్నారు. ఈ ఎమ్మెల్యేకు దమ్ము, ధైర్యం వుంటే కావలిలో నాలుగేళ్ళ పాలనలో చేసిన అక్రమాల, ఆరాచకాలు, దోపిడీలపై ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. టిప్పర్ గ్రావెల్‌కు ఆరు వేల టాక్స్ వేస్తున్నారన్నారు. టిప్పర్ యజమానికి బాడుగ తప్ప ఒక్క పైసా కూడా అదనంగా రాదన్నారు. ఏ మాత్రం ఈ ఎమ్మెల్యేకు నీతి నిజాయితీ, చిత్తశుద్ది వుంటే మన్నెమాల కోట్లలో సంపాదించిన అక్రమ ఆస్తుల్ని వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకునేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మన్నెమాల కన్నా ఈ ఎమ్మెల్యేనే ముందు వైసిపి పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

**మూడు సింహాలు గర్జించాలి...** పోలీస్ శాఖలోని మూడు సింహాలైన పోలీస్ అధికారులు వారి ఉద్యోగాన్ని సక్రమంగా నిర్వర్తిస్తూ అక్రమార్కులపై గర్జించాలని భరత్‌కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. కావలిలో అక్రమంగా గ్రావెల్, ఇసుక తరలింపు, దాడుల్ని అడ్డుకోవాల్సిన పోలీస్ వ్యవస్థ కళ్లు మూసుకొని వుందని విమర్శించారు. కావలిలో పత్రికా కార్యాలయాలపై, విలేకర్లపై దాడులు, విభజించు,పాలించు అన్న దుష్టసంప్రదాయానికి ఈ ఎమ్మెల్యే ఆదేశాలతోనే సుకుమార్‌రెడ్డి పాల్పడ్డారని దుయ్యబట్టారు. రెవెన్యూ, మున్సిపాల్టీ కళ్లుగప్పగించి చూస్తుండటంతో అక్రమ లేఅవుట్లు రాజ్యమేలుతున్నాయన్నారు. ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటున్న ఈ అధికారులు బాధ్యతలు సక్రమంగా నిర్వహించడం తెలియదా అంటూ ఆయన ప్రశ్నించారు. కుంభకోణాలు, దౌర్జన్యాలకు, ఆత్మహత్యలకు చరమగీతం పాడేలా కావలి ప్రజలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. కావలిలో ఆనాడు పనిచేసిన డిఎస్పీ ప్రసాద్ కోట్లాది రూపాయలు సంపా దించాడన్నారు. అధికార పార్టీ నేతల అడుగులకుమడుగులు వత్తుతూ తప్పుడు కేసులు పెట్టారన్నారు. ఆయన ఎక్కడ వున్నా బిజెపి వదిలిపెట్టదని హెచ్చరికలు చేశారు. కావలి పోలీసులు ఇప్పటికైనా తీరు మార్చుకొని మంచిగా పనిచేయాలని కోరారు.

**ఏమి ఒరగబెట్టారని ఈ సంబరాలు...** కావలిలో అభివృద్ది చేయకుండా ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని పాలన సాగిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఏమి ఒరగబెట్టారని ఈ సంబరాలు చేస్తున్నాడని విమర్శించారు. పెళ్లి చూపులకు వెళ్తున్నట్లుగా దుస్తులు వేసుకొని కటౌట్లు వేసుకోవడం పట్ల ప్రజలు హేళన చేస్తున్నారన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు ఒక్క ఫ్లెక్స్ అయినా ఈ వైసిపి నేతలు కట్టారా అని ఆయన ప్రశ్నించారు. వంద రోజుల పండుగ పేరుతో 20 లక్షల రూపాయలు ఫైచిలుకు ఖర్చు పెట్టారని ఇదంతా దోపిడీలో భాగమేనని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో బిజెపి నేతలు కందుకూరి వెంకట సత్యనారాయణ, బ్రహ్మానందం, అంచిపాక కమల, పూనూరు మాధవిరెడ్డి, వి.వి.రంగారెడ్డి, లక్ష్మీప్రసన్న, పద్మావతి శ్రీదేవి, సి.వి.సి.సత్యం, వెంకటరెడ్డి, విజయలక్ష్మి, అనిత, బెల్లంకొండ, తదితర నేతలు మాట్లాడారు. వైసిపి పాలనపై విరుచుకుపడ్డారు.

## అందరివాడు అంబేద్కర్



**కోవూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొందరి వారు కాదని, అందరివాడే నని జడ్పీ సీఈవో బి.చిరంజీవి కొనియాడారు. కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం ఆ మహనీయుని 132వ జయంతి సందర్భంగా భారీస్థాయిలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన రచించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు సైతం ఆదర్శంగా నిలిచిందన్నారు. అటువంటి మహనీయుని బాటలో నేటి యువత పయనించాలని పిలుపునిచ్చారు.

చదువే సమాజాభివృద్ధికి మూలమని, ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే అభివృద్ధి లోకి వస్తారని ఆయన ఆకాంక్షించారన్నారు. రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాటిస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, జడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ యశోధ, ఎంపీడీవో చిరంజీవి, సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్రశేఖర్‌లు ప్రసంగించారు. అంతకుముందు ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమరావతి, వైసీపీ నాయకులు మహేష్, అమర్, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా వారు ఆలపించిన పలు గీతాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అనిల్ ఘన నివాళి



**నెల్లూరు సిటీ,ఏప్రిల్14,ప్రభాతవార్త** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా నెల్లూరు సిటీ 51వ డివిజన్ కపాటిపాళెంలోని అంబేద్కర్‌విగ్రహానికి నగరశాసనసభ్యులు డాక్టర్ అనిల్‌కుమార్ పూల మాల వేసి నివాళులర్పించారు.అంబేద్కర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని,ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఊటుకూరు నాగార్జున,వేలూరు మహేష్,కాయల సాహిత్య,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దిశ దశా నిర్దేశం చేసిన అంబేద్కర్

**నెల్లూరు ఏప్రిల్ 14, ప్రభాతవార్త-వైద్యం** భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించి దశ దిశా నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని కేవిఆర్ పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగువర్గాల గొంతుకగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలి

**కావలి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త** ప్రజా వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిపిఐ, సిపియం నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం కావలి జాతీయ రహదారిపై సిపిఐ, సిపియం పార్టీల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ నుండి గాంధీ విగ్రహం వరకు ప్రదర్శన సాగింది. జాతీయ రహదారిపై



వున్న అంబేద్కర్ విగ్రహానికి ఈ పార్టీల నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారభేరిలో సిపియం, సిపిఐ నేతలు పి.శ్రీరాములు, బలిజేపల్లి వెంకటేశ్వర్లు, పసుపులేటి పెంచలయ్య, నాగరాజు, కృష్ణమోహన్, మలికార్జునరావు, దర్గాబాబు తదితరులు పాల్గొని కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న విధానాలపై విమర్శనాస్త్రాలు సంధించారు.

## విశ్వసాయిలో అంబేద్కర్‌కు ఘన నివాళి



**నెల్లూరు,ఏప్రిల్14 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక మాగుంటలేఅవుట్ విశ్వసాయి జూనియర్ కళాశాలలో శుక్రవారం రాజ్యాంగ నిరా ్మత డాక్టర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో విశ్వసాయి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సమాజంలో అంటరానితనం, కుల దూ షణ, వంటివి ఉన్నా వాటిని లెక్కచేయక అనేక కష్టనష్టాలకు ఓర్చుకుని ఉన్నత విద్యను అభ్యసించటం జరి గిందన్నారు. సమాజంలో అసమానతలను రూపుమాపేందుకు ఆయన చేసిక కృషి స్ఫూర్తిదాయకమన్నారు. ఇతర దేశాలకు ఏమాత్రం తీసిపోని ఉన ్నతమైనరాజ్యాంగాన్ని నిర్మించిన ఆయన యువతకు ఆదర్శప్రా యు దన్నారు. కష్టపడి చదవితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అనేందుకు ప్రత్యక్ష ఉదాహరణ అంబేద ్కర్ జీవి త చరిత్ర అని కోనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ జి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆద్వర్యంలో అంబేద్కర్ జయంతి



**నెల్లూరు,ఏప్రిల్14 ప్రభాతవార్త-విద్య** జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద ్కర్ జయంతి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మనుక్రాంత్ చెన్నారెడ్డి మాట్లాడుతు ఓ సాధరణ కుటుంబంలో పుట్టిన అంబేద్కర్ సమాజంల అనేక అవమానాలు, అసమానతలు ,భహిష్కరణలు ఎదుర్కొన్నారన్నారు. ఆయన కుటుంబం కూడా అనేక దురాచారాలకు గురిఅయ్యారన్నారు. అయినా అదరక,బెదరక క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత శిఖరాలకు చేరుకుని దేశం గర్వించదగిన స్థాయికి ఎదిగారన్నారు. ఆయన చదువుకున్న డిగ్రీల కారణంగా రాజ్యాంగాన్ని తయారుచేసే పనిని ఆయనకు నాటి నేతలు అప్పగించారన్నారు. సుజయ్‌బాబు మాట్లాడుతు అంబేద్కర్ స్ఫూర్తితో విలాసవంతమైనజీవితాన్ని వదిలి ప్రజా సేవకోసం రాజకీయాల్లోకి వచ్చిన తమ అధినేత పవన్‌కళ్యాణ్‌ను అందరూ ఆదరించాలని ఆయన కోరారు. యువత ఆయన ఆశయసాధనకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సత్ప్రవర్తనే రంజాన్ ఉద్దేశం

**నెల్లూరు ఏప్రిల్ 14, ప్రభాతవార్త** పవిత్ర ఆరాధన, ధార్మిక చింతన, దైవభక్తి, క్రమశిక్షణ, సత్ప్రవర్తన దిశగా మెలగడమే ముస్లింల పవిత్ర రంజాన్ నెల పండుగ ప్రధాన ఉద్దేశమని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. శుక్రవారం



నగరంలోని రంగనాయకులపేటలోని మస్జిద్-ఏ-అబు హనీఫా మస్జిద్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో అబ్దుల్‌అజీజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కఠినమైన ఉపవాస దీక్ష పూర్తి చేసుకుని జరుపుకునే ఇఫ్తార్ విందులో ప్రతి ఒక్కరిలో సోదరభావం, ఆత్మీయత, సహృద్భావాలు పెల్లుకు బుతాయని, పరస్పర ధోరణికి, విశాల ఆలోచనా దృక్పదానికి ఆ కలయికలు నిదర్శనంగా నిలుస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాఫర్‌షరీఫ్, సాబిర్‌ఖాన్, హయాత్‌బాబా, ఉస్మాన్, ఇక్బాల్, పాషా, రియాజ్, చోటు, షాజీర్, రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల బాటలో అందరు పయనించాలి



**కావలి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల బాటలో పయనించాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు దాసరి శివాజి ఆధ్వర్యంలో శుక్రవారం కావలి పట్టణ ఓవర్ బ్రిడ్జి సెంటర్‌లో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అంబేద్కర్ సేవల్ని, గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దావులూరి శాంసన్, దళిత నేత దాసరి బాలకృష్ణ, వైసిపి నేతలు వేముల చెన్నకేశవులనాయుడు, జనిగర్ల మహేంద్ర యాదవ్, గంధం ప్రసన్నాంజనేయులు, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, షాహుల్ హమీద్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, పరుసు మాల్యాద్రి, తదితర నేతలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు.

**అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే, వైసిపి నేతలు**

కావలి ఏరియా వైద్యశాలకు ఎదురుగా జాతీయ రహదారిపై వున్న అంబేద్కర్ విగ్రహం వద్ద వైసిపి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. విగ్రహానికి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, వైసిపి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, అమరా వేదగిరి



సుబ్బరాయుడు గుప్తా, కనమర్లపూడి వెంకట నారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, కుందుర్తి సోదరులు, నాగేశ్వరమ్మ, షాహుల్ హమీద్, పేరం వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 51వ డివిజన్‌లో పర్యటన



**నెల్లూరు సిటీ,ఏప్రిల్14,ప్రభాతవార్త** నెల్లూరు నగరం 51వ కాపాడిపాళెం తదితర ప్రాంతాలలో నగర శాసనసభ్యులు డాక్టర్ అనిల్‌కుమార్ గడపగడపకు మన ప్రభుత్వం 104వ రోజు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు.ప్రతి ఇంటికి వెళ్లి వైయస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ అమలు చేస్తున్న పథకాలను గురించి వివరించారు.స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ,రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ ముందుకెళ్తున్నారని తెలిపారు.2024 ఎన్నికలలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని ప్రజలందరూ ఆశీర్వదించి,మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. కార్పొరేటర్ కాయల సాహిత్య,వైయస్ఆర్‌సీపీ నాయకులు, పాల్గొన్నారు.

